# ద్వితీయోపదేశ కాండము 2వ అధ్యాయము

## మన్నెము చుట్టు తిరిగిన కాలము

1 మరియు యెహోవా నాతో చెప్పినట్లు మనము తిరిగి ఎఱ్ఱసముద్ర మార్గమున ప్రయాణమై పోయి బహు దినములు శేయీరు
మన్నెము చుట్టు తిరిగితిమి. 2 అంతట యెహోవా నాకు ఈలాగు సెలవిచ్చెను – మీరు ఈ మన్నెము చుట్టు తిరిగిన కాలము చాలును;
3 ఉత్తరదిక్కును తిరుగుడి. మరియు నీవు ప్రజలతో ఇట్లనుము 4 – శేయీరులో కాపురమున్న ఏశావు సంతానమైన మీ సహోదరుల
పొలిమేరను దాటి వెళ్లబోవుచున్నారు, వారు మీకు భయపడుదురు; మీరు మిక్కిలి జాగ్రత్తగా ఉండుడి. 5 వారితో కలహపడవద్దు;
ఏలయనగా ఏశావుకు స్వాస్థ్యముగా శేయీరు మన్నెము నేనిచ్చి యున్నాను గనుక వారి భూమిలోనిది ఒక అడుగైనను మీకియ్యను.
6 మీరు రూకలిచ్చి వారియొద్ద ఆహారము కొని తినవచ్చును. రూకలిచ్చి వారియొద్ద నీళ్లు సంపాదించుకొని త్రాగవచ్చును. 7 నీ చేతుల
పనులన్నిటిలోను నీ దేవుడైన యెహోవా నిన్ను ఆశీర్వదించెను. ఈ గొప్ప అరణ్యములో నీవు ఈ నలువది సంవత్సరములు సంచరించిన
సంగతి ఆయన యెరుగును. నీ దేవుడైన యెహోవా నీకు తోడైయున్నాడు, నీకేమియు తక్కువకాదు.

**Deuteronomy 2 :** ***Wanderings in the Wilderness*** 2:1 Then we turned, and took our journey into the
wilderness by the way of the Red sea, as the LORD spake unto me: and we compassed mount Seir many days. 2:2 And the
LORD spake unto me, saying, 2:3 Ye have compassed this mountain long enough: turn you northward. 2:4 And command thou
the people, saying, Ye *are* to pass through the coast of your brethren the children of Esau, which dwell in Seir; and they shall be
afraid of you: take ye good heed unto yourselves therefore: 2:5 Meddle not with them; for I will not give you of their land, no,
not so much as a footbreadth; because I have given mount Seir unto Esau *for* a possession. 2:6 Ye shall buy meat of them for
money, that ye may eat; and ye shall also buy water of them for money, that ye may drink. 2:7 For the LORD thy God hath
blessed thee in all the works of thy hand: he knoweth thy walking through this great wilderness: these forty years the LORD thy
God *hath been* with thee; thou hast lacked nothing.

## మోయాబీయులను అమ్మోనీయులను బాధింపవద్దు

8 అప్పుడు శేయీరులో నివసించు ఏశావు సంతానపువారైన మన సహోదరులను విడిచి, ఏలతు ఎసోన్గెబెరు అరాబా మార్గము
నుండి మనము ప్రయాణము చేసితిమి. 9 మనము తిరిగి మోయాబు అరణ్యమార్గమున ప్రయాణము చేయుచుండగా యెహోవా నాతో
ఇట్లనెను – మోయాబీయులను బాధింపవద్దు; వారితో యుద్ధము చేయవద్దు. లోతు సంతానమునకు ఆరు దేశమును స్వాస్థ్యముగా
ఇచ్చితిని, వారి భూమిలో ఏదియు నీకు స్వాస్థ్యముగా ఇయ్యను. 10 పూర్వకాలమున ఏమీయూలనువారు ఆరు దేశములో నివసించిరి.
వారు అనాకీయులవలె, ఉన్నతదేహులు, బలవంతులైన బహు జనులు. వారు అనాకీయులవలె రెఫాయీయులుగా ఎంచబడినవారు.
11 మోయాబీయులు వారికి ఏమీయులని పేరు పెట్టిరి. 12 పూర్వకాలమున హోరీయులు శేయీరులో నివసించిరి. ఇశ్రాయేలీయులు
యెహోవా తమకిచ్చిన స్వాస్థ్యమైన దేశములో చేసినట్లు ఏశావు సంతానపువారు హోరీయుల దేశమును స్వాధీనపరచుకొని తమ యెదుట
నుండి వారిని నశింపజేసివారి దేశములో నివసించిరి. 13 కాబట్టి – మీరు లేచి జెరెదు ఏరుదాటుడి అని యెహోవా సెలవియ్యగా
జెరెదు ఏరు దాటితిమి. 14 మనము కాదేషు బర్నేయలో నుండి బయలుదేరి జెరెదు ఏరుదాటువరకు, అనగా యెహోవా వారిని గూర్చి
ప్రమాణము చేసినట్లు సైనికులైన ఆ మనుష్యుల తరము వారందరు సేనలోనుండకుండ నశించువరకు మనము నడిచిన కాలము
ముప్పది యెనిమిది సంవత్సరములు. అంతేకాదు, వారు నశించువరకు 15 సేన మధ్యనుండి వారిని సంహరించుటకు యెహోవా
బాహువు వారికి విరోధముగా నుండెను. 16 సైనికులైన వారందరు ప్రజలలో నుండి లయమైపోయిన తరువాత యెహోవా నాకు ఈలాగు
సెలవిచ్చెను 17 – నేడు నీవు మోయాబునకు సరిహద్దుగానున్న ఆరు దేశము దాటబోవుచున్నావు. 18 అమ్మోనీయుల మార్గమున
వెళ్లునప్పుడు 19 వారిని బాధింపవద్దు, వారితో యుద్ధము చేయవద్దు. ఏలయనగా లోతు సంతానమునకు దానిని స్వాస్థ్యముగా ఇచ్చి
నందున అమ్మోనీయుల దేశములో నీకు స్వాస్థ్యము నియ్యను. 20 అదియు రెఫాయీయుల దేశమని యెంచబడుచున్నది. పూర్వమందు
రెఫాయీయులు అందులో నివసించిరి. అమ్మోనీయులు వారిని జంజుమ్మీయులందురు. 21 వారు అనాకీయులవలె ఉన్నతదేహులు,
బలవంతులైన బహుజనులు. అయితే యెహోవా అమ్మోనీయుల యెదుట నుండి వారిని వెళ్లగొట్టెను గనుక అమ్మోనీయులు వారి
దేశమును స్వాధీనపరచుకొని వారిచోట నివసించిరి. 22 అట్లు ఆయన శేయీరులో నివసించు ఏశావు సంతానముకొరకు చేసెను.
ఎట్లనగా ఆయన వారి యెదుటనుండి హోరీయులను నశింపజేసెను గనుక వారు హోరీయుల దేశమును స్వాధీనపరచుకొని నేటివరకు
వారిచోట నివసించుచున్నారు. 23 గాజావరకు గ్రామములలో నివసించిన ఆవీయులను కఫ్తోరులోనుండి బయలుదేరి వచ్చిన

కఫ్తోరీయులు నశింపచేసి వారిచోట నివసించిరి.

***The Moabites and Ammonites to be spared.*** 2:8 And when we passed by from our brethren the children of Esau,
which dwelt in Seir, through the way of the plain from Elath, and from Ezion-gaber, we turned and passed by the way of the
wilderness of Moab. 2:9 And the LORD said unto me, Distress not the Moabites, neither contend with them in battle: for I will
not give thee of their land *for* a possession; because I have given Ar unto the children of Lot *for* a possession. 2:10 The Emims
dwelt therein in times past, a people great, and many, and tall, as the Anakims; 2:11 Which also were accounted giants, as the
Anakims; but the Moabites call them Emims. 2:12 The Horims also dwelt in Seir beforetime; but the children of Esau succeeded
them, when they had destroyed them from before them, and dwelt in their stead; as Israel did unto the land of his possession,
which the LORD gave unto them. 2:13 Now rise up, *said I,* and get you over the brook Zered. And we went over the brook
Zered. 2:14 And the space in which we came from Kadesh-barnea, until we were come over the brook Zered, *was* thirty and eight
years; until all the generation of the men of war were wasted out from among the host, as the LORD sware unto them. 2:15 For
indeed the hand of the LORD was against them, to destroy them from among the host, until they were consumed. 2:16 So it came
to pass, when all the men of war were consumed and dead from among the people, 2:17 That the LORD spake unto me, saying,
2:18 Thou art to pass over through Ar, the coast of Moab, this day: 2:19 And *when* thou comest nigh over against the children of
Ammon, distress them not, nor meddle with them: for I will not give thee of the land of the children of Ammon *any* possession;
because I have given it unto the children of Lot *for* a possession. 2:20 (That also was accounted a land of giants: giants dwelt
therein in old time; and the Ammonites call them Zamzummims; 2:21 A people great, and many, and tall, as the Anakims; but the
LORD destroyed them before them; and they succeeded them, and dwelt in their stead: 2:22 As he did to the children of Esau,
which dwelt in Seir, when he destroyed the Horims from before them; and they succeeded them, and dwelt in their stead even
unto this day: 2:23 And the Avims which dwelt in Hazerim, *even* unto Azzah, the Caphtorims, which came forth out of Caphtor,
destroyed them, and dwelt in their stead.)

## హెష్బోను రాజైన సీహోను నాశనము

24 మీరు లేచి సాగి అర్నోను ఏరుదాటుడి; ఇదిగో అమోరీయుడైన హెష్బోను రాజగు సీహోనును అతని దేశమును నీ
చేతికి అప్పగించితిని. దాని స్వాధీనపరచుకొన మొదలుపెట్టి అతనితో యుద్ధము చేయుడి. 25 నేడు నేను నీవలని భయము నీవలని
వెరపు ఆకాశము క్రిందనున్న సమస్త దేశములవారికిని పుట్టింప మొదలు పెట్టుచున్నాను. వారు నిన్ను గూర్చిన సమాచారము విని నీ
యెదుట వణికి మనోవేదన నొందుదురు. 26 అప్పుడు నేను కెదేమోతు అరణ్యములోనుండి హెష్బోను రాజైన సీహోనునొద్దకు దూతలను
పంపి 27 – నన్ను నీ దేశముగుండ దాటిపోనిమ్ము, కుడియెడమలకు తిరుగక త్రోవనే నడిచిపోవుదును. 28 నా యొద్ద రూకలు
తీసికొని తినుటకు భోజనపదార్థములు నాకిమ్ము; నా యొద్ద రూకలు తీసికొని త్రాగుటకు నీళ్లిమ్ము. 29 శేయీరులో నివసించు ఏశావు
సంతానపువారును ఆరులో నివసించు మోయాబీయులును నాకు చేసినట్లు, మా దేవుడైన యెహోవా మాకిచ్చుచున్న దేశములో ప్రవేశించు
టకై యొర్దాను దాటువరకు కాలినడకచేతనే నన్ను వెళ్లనిమ్మని సమాధానపు మాటలు పలికించితిని. 30 అయితే హెష్బోను రాజైన
సీహోను మనలను తన దేశమార్గమున వెళ్లనిచ్చుటకు సమ్మతింపలేదు. నేడు జరిగినట్లు నీ చేతికి అతని అప్పగించుటకు నీ దేవుడైన
యెహోవా అతని మనస్సును కఠినపరచి అతని హృదయమునకు తెంపు కలుగజేసెను. 31 అప్పుడు యెహోవా – చూడుము; సీహోనును
అతని దేశమును నీకు అప్పగింప మొదలు పెట్టియున్నాను. అతని దేశము నీదగునట్లు నీవు దాని స్వాధీనపరచుకొన మొదలు పెట్టుమని
నాతో చెప్పెను. 32 సీహోనును అతని సమస్తజనమును యాహసులో యుద్ధము చేయుటకై మనకు ఎదురుగా బయలుదేరి రాగా
33 మన దేవుడైన యెహోవా అతనిని మనకు అప్పగించెను గనుక మనము అతనిని అతని కుమారులను అతని సమస్త జనమును
హతముచేసి ఆ కాలమున 34 అతని సమస్త పురములను పట్టుకొని, ప్రతి పురమును అందలి స్త్రీ పురుషులను పిల్లలను శేషవేమియు
లేకుండ నాశనము చేసితిమి. 35 పశువులను మనము పట్టుకొనిన పురముల సొమ్మును దోపిడిగా దోచుకొంటిమి. 36 అర్నోను
ఏటిలోయ దరినున్న అరోయేరును ఆ యేటియొద్దనున్న పురము మొదలుకొని గిలాదువరకు మనకు అసాధ్యమైన నగమొకటియు
లేకపోయెను. మన దేవుడైన యెహోవా అన్నిటిని మనకు అప్పగించెను. 37 అయితే అమ్మోనీయుల దేశమునకైనను యబ్బోకు
ఏటిలోయలోని యే ప్రాంతమునకైనను ఆ మన్నెములోని పురములకైననను మన దేవుడైన యెహోవా పోకూడదని చెప్పిన మరి ఏ స్థలము
నకైనను నీవు సమీపింపలేదు.

***The Amorites to be destroyed.*** 2:24 Rise ye up, take your journey, and pass over the river Arnon: behold, I have given
into thine hand Sihon the Amorite, king of Heshbon, and his land: begin to possess *it,* and contend with him in battle. 2:25 This
day will I begin to put the dread of thee and the fear of thee upon the nations *that are* under the whole heaven, who shall hear
report of thee, and shall tremble, and be in anguish because of thee. 2:26 And I sent messengers out of the wilderness of
Kedemoth unto Sihon king of Heshbon with words of peace, saying, 2:27 Let me pass through thy land: I will go along by the
high way, I will neither turn unto the right hand nor to the left. 2:28 Thou shalt sell me meat for money, that I may eat; and give
me water for money, that I may drink: only I will pass through on my feet; 2:29 (As the children of Esau which dwell in Seir, and
the Moabites which dwell in Ar, did unto me;) until I shall pass over Jordan into the land which the LORD our God giveth us.

2:30 But Sihon king of Heshbon would not let us pass by him: for the LORD thy God hardened his spirit, and made his heart obstinate, that he might deliver him into thy hand, as *appeareth* this day. 2:31 And the LORD said unto me, Behold, I have begun to give Sihon and his land before thee: begin to possess, that thou mayest inherit his land. 2:32 Then Sihon came out against us, he and all his people, to fight at Jahaz. 2:33 And the LORD our God delivered him before us; and we smote him, and his sons, and all his people. 2:34 And we took all his cities at that time, and utterly destroyed the men, and the women, and the little ones, of every city, we left none to remain: 2:35 Only the cattle we took for a prey unto ourselves, and the spoil of the cities which we took. 2:36 From Aroer, which *is* by the brink of the river of Arnon, and *from* the city that *is* by the river, even unto Gilead, there was not one city too strong for us: the LORD our God delivered all unto us: 2:37 Only unto the land of the children of Ammon thou camest not, nor unto any place of the river Jabbok, *nor* unto the cities in the mountains, nor unto whatsoever the LORD our God forbad us.